# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

RNI No: TELTEL/2021/83464 | శుక్రవారం 8 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : ₹ 5.00


## బుడ్లోడి ఫ్రెండ్‌తోనా పరేషానే.. ఏకంగా 146 కీమీల వేగంతో బౌలింగ్.. కన్నేసిన ఐపీఎల్ టీంలు..!




భారత అండర్-19 ప్రపంచికప్ గెలిచిన జట్టులో కీలక పాత్ర పోషించిన తమిళనాడు యంగ్ సంచలనం దీపేష్ దేవేంద్రన్ టీఎన్‌పీఎల్ అరంగేట్రంలోనే రికార్డు వేగంతో చెలరేగాడు. గంటకు 146 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ లాంటి బంతులు విసురుతూ ప్రత్యర్థి బ్యాటర్ల గుండెల్లో వణుకు పుట్టించాడు.

## గ్రాండ్ చెస్ టూర్‌ను గెలుచుకున్న ప్రజ్ఞానంద




అమెరికాలో గ్రాండ్ చెస్ టూర్ సెయింట్ లూయిస్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ చెస్ 2026 టోర్నమెంట్ ఐదు రోజుల పాటు జరిగింది. గురువారం జరిగిన ఈ టోర్నిపైనల్‌లో 20 ఏండ్ల భారత యువ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద విజేతగా నిలిచాడు. ఉజ్బెకిస్థాన్ గ్రాండ్ మాస్టర్ జవోఖిర్ సిందరేరవ్ ప్రజ్ఞానందకు గట్టి పోటీని ఇచ్చాడు. అయినప్పటికీ 1.5 పాయింట్ల తేడాతో వెనుకబడిపోయాడు. దీంతో ఇంకో రౌండ్ మిగిలి ఉన్నప్పటికీ ప్రజ్ఞానంద టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ప్రజ్ఞానందకు యాభై వేల డాలర్ల నగదు బహుమతితో పాటు 13 GCT పాయింట్లు దక్కాయి.

**అగస్టు 10న 'సింక్యుఫీల్డ్ కప్'తో జీసీటీ సీజన్ ముగియనుంది.**

## 2025లో 59 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల ఆత్మహత్య




- పారామిలిటరీ దళం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లో బలవన్మరణాలు పెరిగాయి.
- గత ఏడాది 2025లో సుమారు 59 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నారు.
- 77 శాతం కేసుల్లో.. విధి నిర్వహణలోనే జవాన్లు మృతిచెందినట్లు గుర్తించారు.
- 262 కేసుల్లో 202 మంది విధుల్లోనే ఆత్మహత్య చేసుకున్నారు.
- మిగితా కేసులన్నీ ఆ సిబ్బంది సెలవుల్లో ఉన్నప్పుడు జరిగినట్లు సమాచారం.
- 2021 నుంచి 2025కు చెందిన డేటా విడుదల.

## ప్రతి ఏటా వాలీబాల్ టాలెంట్ హంట్



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వాలీబాల్ అభివృద్ధికి ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) ఫ్రాంచైజీ హైదరాబాద్ బ్లాక్ హాక్స్ లాంగ్ టర్మ్ ప్లాన్‌తో ముందుకొచ్చింది. ఇందులో తొలి అడుగుగా పీవీఎల్ కోసం గురువారం విజయవాడలో ఓపెన్ ట్రయల్స్, అండర్-21 ఆటగాళ్ల టాలెంట్ హంట్ నిర్వహించింది.

- అండర్-21 విభాగానికి 105 మంది
- పీవీఎల్ ట్రయల్స్‌కు 40 మంది ప్లేయర్లు హాజరై తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.

## 'కోరియన్ కనకరాజు'పై చిరంజీవి ప్రశంసలు..




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కించిన 'కోరియని కనకరాజు' ప్రేక్షకుల ముందు వచ్చి మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక ట్వీట్ చేశారు.

> **Chiranjeevi Konidela**
> @KChiruTweets
>
> వరుణ్ తేజ్, గాంధీగారికి మరియు మొత్తం టీంకు శుభాకాంక్షలు. మీ శ్రమకు ప్రేక్షకుల నుంచి అదిరిపోయే స్పందన లభించాలి. మరిన్ని విజయాలు మీవైపు!

## OTT గేమ్‌ఛేంజర్‌గా 'ధురంధర్'




బాలీవుడ్ నుంచి వచ్చిన ధురంధర్ ఫ్రాంచైజీ సినిమాలు ఇండస్ట్రీ హిట్‌గా నిలిచాయి. ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ ఫ్రాంచైజీ భారతీయ సినీ చరిత్రలోనే ఆల్‌టైమ్ హైయెస్ట్ గ్రాసర్లలో ఒకటిగా నిలిచింది. రణ్‌వీర్ సింగ్ నటనకు అభిమానులు ఫిదా అయ్యారు.

**ఈ ఏడాది అత్యధిక మంది నెట్‌ఫ్లిక్స్‌లో వీక్షించిన నాన్ ఇంగ్లీష్ సినిమా 'ధురంధర్' – నెట్‌ఫ్లిక్స్ సీఈఓ టెడ్ సరాండస్**


**రాష్ట్రం**
- రైతుల పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి సారించాలి – పల్లప్రంతి నేతలు

2వ పేజీలో

**తెలంగాణ**
- పబ్లిక్ దర్బారుపై మంత్రి పొంగులేటి సమీక్ష

3వ పేజీలో

**ఆంధ్రప్రదేశ్**
- విద్యా రంగ సంస్కరణలపై సీఎం చంద్రబాబు సమీక్ష

4వ పేజీలో

**సినిమా**
- కొత్త రిలీజుల సందడి.. వీకెండ్ సినిమాలు

7వ పేజీలో


**ఈ రోజు వాతావరణం**

ఉష్ణోగ్రతలు

గరిష్టం : 32°C

కనిష్టం : 24°C

హైదరాబాద్